6. ఎన్నరాని రేడు – మము
కన్న సుతులుగా – చే
కొన్నవాడుగా తన
పేరు మనకిడి లేదా ॥యేసు॥

7. నేడు యేసురాజు – మన
తోడు నడువగా – కొని
యాడి వేడుచు – దివి
సీమ నిలుతుము వేగ ॥యేసు॥

– సాల్మాన్ రాజు

700 దేవుడు లోకమును నెంతో ప్రేమించెను

ప॥ దానమిచ్చెను ధరణికి దేవుడు ప్రేమతో తన ప్రియ తనయున్ లోకమునెంతో ప్రేమించెన్ – కుమారునియందు విశ్వసించు వారిని రక్షింపగనెంచి ॥దానమిచ్చెను॥

1. దూతలు అరాతిరియందున–ఖ్యాతిగా శుభవార్తదెల్పిరిబెత్లేహేంపట్టణమందున ప్రభుయేసు బుట్టెను రక్షకుడాయన – రయమున జూడుడి॥దానమిచ్చెను॥

2. ప్రాణమియ్యను పాపులకొరకై –ప్రేమతో ప్రభుయేసు వచ్చెను దేవునిమహిమను విడిచి–మానవుడయ్యెను మనవంటి వాడుగా–మహిలోనబుట్టెను ॥దాన॥

3. చేర్చుకొను డీ మీ హృదయములన్ – ప్రీతితో ప్రభు యేసు రక్షకుని పాపికి పరిహారము మరియు–పరిశుద్ధ జీవితం పరలోక ఆనందం–ప్రభుయేసుడిచ్చును ॥దానమిచ్చెను॥

4. హల్లెలూయ పాడుదాము – దేవుని యమూల్య ప్రేమకై యేసు మన కిచ్చి నందుకై మన రక్షణ కొరకై హోసన్న పాడుదం ॥దాన॥

– రెవ. కొంగర సామ్యేల్ సంజీవి

701 క్రీస్తు అవతారము కొరకు స్తోత్రము

ప॥ స్తోత్రము జేతుము పాత్రుడ వీవే రాత్రిలో మా ప్రియ తండ్రీ
స్తోత్రము లివె గొనుమా మా స్తోత్రము లివే గొనుమా ॥స్తోత్ర॥

1. లోకము నెంతో ప్రేమించి– ప్రాకటముగ రక్షింపగ
క్రీస్తును – వీరితో మా కొరకిచ్చి నందుకై ॥స్తోత్ర॥

2. ధనవంతుండగు మా ప్రభువు ధనికులుగా మము జేయను దీనుడుగా నిల
అవతరించి బహు ధన్యులుగా మము జేసి నందుకై ॥స్తోత్ర॥

3. పాపులమగు మము ప్రేమించి – పాపము పరిహరింపగా తాపమెంచక
సిలువ నొంది నీ దాపుకు మమ్మును జేర్చినందుకై ॥స్తోత్ర॥

4. ఒప్పుగ క్రిస్మసు నందున మెప్పుగ మా కొరకిచ్చిన చెప్ప శక్యము గాని
వరముకై గొప్పగు మా స్తుతులందు కొనుము జై ॥స్తోత్ర॥

– రెవ. కొంగర సామ్యేల్ సంజీవి

702 క్రైస్తవ సంఘమా! లెమ్ము తేజరిల్లుము !!

ప॥ లెమ్ము తేజరిల్లుము నీకు – వెలుగు వచ్చి యున్నది యేసుని మహిమ నీపై – ప్రకాశముగ నుదయించె ॥లెమ్ము॥

1. యేసే యీ లోకమునకు – వెలుగై యున్నానని చెప్పెన్ యేసుని నమ్మువారు వెలుగులో నడుచువారు ॥లెమ్ము॥

2. అంధకార మందుండి – బంధింప బడినవారిన్ ఆశ్చర్యమైన వెలుగు – నందించి విమోదించెన్ ॥లెమ్ము॥

3. దాత ప్రభు యేసుని నమ్మి – నీతిగా నడుచువారు జాతి భేదములు లేక – జ్యోతుల వలె నుందురు ॥లెమ్ము॥

4. మనుజులు మీ సత్క్రియలను – జూచి బహు సంతోషించి మనసార పరమ తండ్రిన్ – మహిమ పరచెదరు ॥లెమ్ము॥

5. జనములు నీ వెలుగునకు పరుగెత్తి వచ్చెదరు రాజులు నీదు ఉదయ కాంతికి వచ్చెదరు ॥లెమ్ము॥